# పత్రికా ప్రకటన

తేది: 13-01-2017.

## శిక్షణ పొందిన హోంగార్డులు మరియు పోలీస్ కానిస్టేబుళ్ళకు ఉచితంగా 'అభయం' పేరుతో టాప్-10 మోడల్ పేపర్స్ స్టడీ మెటీరిల్

పోలీస్ కానిస్టేబుళ్ళు మరియు సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నియామక ప్రక్రియలో భాగంగా పోలీస్ కానిస్టేబుళ్ళ నియామకాలకు దరఖాస్తులు చేసుకున్న హోంగార్డులకు మరియు ఎస్.ఐ. నియామకాలకు దరఖాస్తులు చేసుకున్న పోలీస్ కానిస్టేబుళ్ళకు విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ హరికుమార్ ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ జి.వి.జి.అశోక్‌కుమార్ ఐపిఎస్, లా & ఆర్డర్-2 డిసిపి శ్రీ పి.పాల్‌రాజు ఐపిఎస్ మరియు సౌత్‌జోన్ ఏసిపి శ్రీ కె.శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరిగింది.

పోలీసు నియామకాలకు సంబంధించి శిక్షణ పొంది ప్రాధమిక పరీక్షల్లో విజయం సాధించి, ప్రధాన పరీక్షలకు అర్హత సాధించిన అభ్యర్థులు సులభంగా ప్రధాన పరీక్షల్లో కూడా అర్హత సాధించేందుకు **'అభయం'** పేరుతో టాప్ 10 మోడల్ పేపర్స్ స్టడీమెటీరిల్‌ను పొందుపరచి పుస్తకాన్ని రూపొందించి, ఈ పుస్తకాన్ని ప్రధాన పరీక్షకు అర్హత సాధించిన హోంగార్డులకు, అలాగే పోలీస్ కానిస్టేబుళ్ళకు పంపిణీ చేసి వారికి తోడ్పాటును అందివ్వాలని పోలీస్ కమీషనర్ గారు సంకల్పించారు. పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు ఈ పుస్తకాన్ని సౌత్‌జోన్ ఏసిపి శ్రీ కె.శ్రీనివాసరావు గారు రూపొందించి, సుమారు 1000 ప్రతులను ముద్రించడం జరిగింది.

కావున విజయవాడ నగర పోలీస్ శాఖ ద్వారా శిక్షణ పొంది, పోలీస్ కానిస్టేబుళ్ళ ప్రధాన పరీక్షకు అర్హత సాధించిన హోంగార్డులు, అదే విధంగా ఎస్.ఐ.ల ప్రధాన పరీక్షలకు అర్హత సాధించిన పోలీస్ కానిస్టేబుళ్ళు పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు వారి వారి హాల్‌టికెట్‌లను చూపించి **'అభయం'** పుస్తకాన్ని పొందగలరు.

అలాగే పోలీస్ కానిస్టేబుల్ మరియు ఎస్.ఐ.ల నియామకాల్లో ప్రధాన పరీక్షలకు అర్హత సాధించి, ఆర్థిక వెసులుబాటు లేని నిరుపేద కుటుంబాలకు చెందిన అభ్యర్థులు కూడా వారి హాల్‌టికెట్‌లను చూపించి పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ఈ పుస్తకాన్ని పొందుటకు పోలీస్ కమీషనర్ గారు అవకాశం కల్పించారు. ఈ అవకాశాన్ని అర్హత సాధించిన నిరుపేద అభ్యర్థులు కూడా సద్వినియోగం చేసుకొనగలరు.

--xx--